www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే

## మేడిగడ్డకు ఈ దుస్థితి

- కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యంవల్లే మేడిగడ్డకు ఈ దుస్థితి
- ప్లానింగ్, డిజైన్, ఆపరేషన్ మెయింటెనెన్స్ లో విఫలం
- కనీసం ఏనాడూ తనిఖీలు కూడా చేయలేదు


02

అడవి జంతువులను వేటాడితే

## చర్యలు తప్పవు

-కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి
-తాసిల్దార్ ఎదుట 15 మంది వేటగాళ్లు బైండోవర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 నినాదం న్యూస్** అడవి జంతువులను వేటాడే వేటగాళ్లపై చర్యలు తప్పవని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గతంలో విద్యుత్ తీగలతో అడవి జంతువులను వేటాడే వారి వివరాలను సేకరించి కాటారం తాసిల్దార్ ఎదుట లక్ష పూచికత్తుతో బైండోవర్ పరిచారు. ఈ సందర్భంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్ లు మాట్లాడుతూ అటవీ జీవాలను విద్యుత్తు ఉచ్చులతో వేటాడే వారిపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఇప్పటికే వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. విద్యుత్ తీగలు అడవుల్లో వేటగాళ్లు అమర్చడం మూలంగా పశువులు, మనుషులు వాటికి తలిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అలాంటి నేర ప్రవృత్తిని కలిగిన వారు ఎవరైనా ఉంటే తమ విధానాన్ని మార్చుకొని సన్మార్గంలో పయనించే విధంగా చూసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చర్లపల్లిలో జోరుగా ఇసుక దందా...?

నడి కూడ మండలం చర్లపల్లి గ్రామంలో అడ్డు అదుపు లేకుండా ఇసుక జోరుగా ఇసుక దందా సాగుతుంది. చర్లపల్లి గ్రామ పొలిమేర పక్కనే వాగు ఉండడంతో గ్రామస్తులు అవసరాల నిమిత్తం గ్రామంలో ఎవరికి నూతన నిర్మాణాలకు అవసరం ఉన్న ఇసుక వాడుకోవచ్చని గ్రామస్తులు తీర్మానం చేసుకోవడం జరిగింది .దానికి విరుద్ధంగా గ్రామంలో కొందరు ప్రబుద్ధులు ఇసుక బకాసురు అవసర నిమిత్తమని ఇసుక తీసుకువచ్చి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వెనకాల కాళీ స్థలంలో డంపు చేసి అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా అధిక ధరకు ఇసుక విక్రయిస్తూ ఇసుక దందా నిర్వహించడం జరుగుతున్నది. ఈ తతంగమంతా గత నెలలుగా కొనసాగుతున్నది. చర్లపల్లి గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి అడ్డగోలుగా ఇసుక దందా నిర్వహిస్తున్న ఇసుక బకాసురులపై అధికారులు కన్నేసి చర్యలు తీసుకోవాలని అప్పుడే ఇసుక దందాకు తెర పడుతుందని పలువురు గ్రామ ప్రజలు వాపోతున్నారు. .

- పరకాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు

## న్యాయం జరిగేలా చూడాలి

మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

వివరాలు 2లో

మెడమీద తలకాయ ఉన్నోడు

## బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోరు

- దేశవ్యాప్తంగా బీజేపీకి 400 సీట్లు రాబోతున్నయ్
- తెలంగాణలో ఒక్క సీటు కూడా రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకేంది
- బీఆర్ఎస్ సీనియర్లు బీజేపీలో చేరబోతున్నారనే సమాచారంతో కేసీఆర్ పొత్తు డ్రామాలాడుతున్నరు
- గతంలోనూ పొత్తులు పెట్టుకున్న చరిత్ర ఈ రెండు పార్టీలది
- రాష్ట్రపతి ఎన్నికల్లోనూ ముర్మును ఓడగట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నయ్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



**కరీంనగర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్ ):** మెడమీద తలకాయ ఉన్నోడెవ్వరూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని, ఆ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదని చెప్పారు. దేశవ్యాప్తంగా 400 సీట్లు బీజేపీకి రాబోతున్నాయని, ఒక్కసీటు రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సన ఖర్మ మాకెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారని తెలుసుకున్న కేసీఆర్ పొత్తు పేరుతో డ్రామాలాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ బహిరంగ మిత్రులేనని, గతంలోనూ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థిని ఓడించేందుకు కుట్ర చేశాయన్నారు.

ప్రజాహిత తొలిదశ యాత్ర ముగింపు సందర్భంగా సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ప్రతిసారి బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటున్నాయని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలంతా ఆ పార్టీని వీడిపోతున్నారని తెలిసి కేసీఆర్ ఈ డ్రామాలాడుతు న్నారు. వాస్తవానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ఆడుతున్న నాటకాలివి. బీఆర్ఎస్ కు చెందిన సీనియర్ నేతలు చాలా మంది బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలుసుకున్న కేసీఆర్ ‘బీజేపీతో పొత్తు పెట్టుకోబోతున్నం. కేంద్ర పెద్దలతో మాట్లాడుతున్నా. మీరెవరూ పార్టీ వీడొద్దు.”అని మోసపూరిత మాటలతో మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను చెబుతున్నా.. మెడకాయ మీద తలకాయ ఉన్నోడెవ్వడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోడు. ఎందుకంటే మునిగిపోయే నావ బీఆర్ఎస్ పార్టీ. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదు. అయినా దేశవ్యాప్తంగా 400 సీట్లు సాధించబోతున్న బీజేపీకి బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ లేనేలేదు. మోదీ హవా కొనసాగుతుండటంతో తట్టుకోలేక బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు విష ప్రచారం చేస్తున్నాయి. ప్రజలెవరూ వాటిని పట్టించుకోవద్దు అని కోరారు.

హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు

## నా ఆత్మీయులు

- హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు నా ఆత్మీయులు.
- చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మితే సహించను.
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా.
- ఆపద ఉన్నదని ఎవరు వచ్చినా సహాయం చేస్తా
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



జమ్మికుంట, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)
హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ నాకు సన్నిహితులు ఆత్మీయులు అని ఎమ్మెల్సీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో కొంతమంది తన పేరు చెప్పి చిల్లర పనులు చేస్తున్నారని ఎవరైనా తన పేరు చెప్పి పార్టీ సంక్షేమం కోసమని లేక మరి ఏదైనా కార్యక్రమం ఉన్నదని వస్తు రూపేనా డబ్బు రూపేనా ఇవ్వాలని అడిగితే ప్రజలు ఇవ్వకూడదని అలాంటివి నేను ప్రోత్సహించనని అలా ఎవరైనా అడిగితే నాకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. 2లో

## సంత్ సేవ లాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మండల నాయకులు

### పాల్గొన్న తరాల వీరేష్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్



**కేసముద్రం ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** ఈ రోజు బ్రమ్మంగారి గుడి తండా కేసముద్రం పట్టణ కేంద్రంలో శ్రీ సంత్ సేవ లాల్ మహారాజ్ జయంతి వేడుకలు బోగ్ బండారో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తరాల వీరేశ్ యాదవ్ , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, మాజీ వార్డ్ సభ్యులు బాల,భద్రు నాయక్, పెద్ద వెంకన్న ,గణేష్,సుమన్,రమేష్, మోహన్, కుమార్, గణేష్, సేవల్, రవి, తదితరులు పాల్గొన్నారు

### పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు

# న్యాయం జరిగేలా చూడాలి

### మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్బంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్,ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీ.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ శ్యామ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు నా ఆత్మీయులు.

- **హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు నా ఆత్మీయులు.**
- **చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మితే సహించను.**
- **ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా.**
- **ఆపద ఉన్నదని ఎవరు వచ్చినా సహాయం చేస్తా.**
- **ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)** హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ నాకు సన్నిహితులు ఆత్మీయులు అని ఎమ్మెల్సీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో కొంతమంది తన పేరు చెప్పి చిల్లర పనులు చేస్తున్నారని ఎవరైనా తన పేరు చెప్పి పార్టీ సంక్షేమం కోసమని లేక మరి ఏదైనా కార్యక్రమం ఉన్నదని వస్తు రూపేనా డబ్బు రూపేనా ఇవ్వాలని అడిగితే ప్రజలు ఇవ్వకూడదని అలాంటివి నేను ప్రోత్సహించనని అలా ఎవరైనా అడిగితే నాకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గం లో కొంతమంది తన పేరు చెప్పి వివిధ రకాలుగా ఇలాంటి కార్యక్రమాలు చేసినట్లు నా దృష్టికి వచ్చిందని అవి నిరూపణ అయితే మాత్రం కచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని దయచేసి కాంగ్రెస్ కార్యకర్తలు నా అభిమానులు ఎవరు కూడా ఇలాంటి పనులు చేయాలని ఎవరైనా అలా చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. తాను గత మూడు సంవత్సరాలగా హుజరాబాద్ నియోజకవర్గం సత్సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా ప్రజా సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉన్నానని ఇప్పటివరకు ఎవరి దగ్గర ఎలాంటి మచ్చ లేకుండా ప్రజల ఆశీస్సులతో ఇంత వాడిని అయ్యానని తన పేరును ఖరాబ్ చేసే పరిస్థితి ఎవరు తీసుకురావద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు. వీలైతే ప్రజలకు సహాయం చేద్దాం తప్ప వారికి నష్టం చేసే పనులు ఎవరు చేయకూడదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే

# మేడిగడ్డకు ఈ దుస్థితి



- **కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యంవల్లే మేడిగడ్డకు ఈ దుస్థితి**
- **ప్లానింగ్, డిజైన్, ఆపరేషన్ మెయింటెనెన్స్ లో విఫలం**
- **కనీసం ఏనాడూ తనిఖీలు కూడా చేయలేదు**
- **కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసినా చర్యల్లేవ్**
- **విచారణ సంస్థలు నివేదిక ఇచ్చిన తరువాత మళ్లీ సందర్శనలేంటి?**
- **కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నయ్**
- **కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ సహా బాధ్యులపై క్రిమినల్ కేసుపెట్టి అరెస్ట్ చేయాలి**
- **కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేసుకోండి**
- **కాంగ్రెస్ హామీలను తక్షణమే అమలు చేయండి**
- **బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్**
- **విజయవంతంగా తొలిదశ ప్రజాహిత యాత్ర ముగిసిందని ప్రకటన**

**కరీంనగర్, ఫిబ్రవరి (నినాదం న్యూస్ ):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతూ ప్రజలను దారి మళ్లిస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యముందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిన విషయాన్న గుర్తు చేశారు. దీంతోపాటు రాష్ట్ర విజిలెన్స్ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు కాళేశ్వరం సందర్శించి వచ్చారన్నారు. అయినప్పటికీ మళ్లీ కాళేశ్వరం సందర్శన, విచారణ పేరుతో ఈ డ్రామాలేందని నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ రూపొందించిన నివేదికలోని అంశాలను మీడియాకు వివరించారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో ప్రజాహిత తొలిదశ యాత్ర ముగిసింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకుని ప్రజాహిత యాత్ర తొలిదశ యాత్రను ప్రారంభించాం. ఈరోజు అగ్రహారం వద్ద ముగించాను. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజాహిత యాత్రను కొనసాగించాను. ఎక్కడికి పోయినా మోదీ గురించి మాట్లాడుతున్నారు. దేశానికి మోదీ చేసిన సేవలను చెబుతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రజాహిత యాత్రను ఆశీర్వదించారు. ఈ యాత్ర సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా ప్రధానంగా 7 సంక్షేమ పథకాలకు మాత్రమే ఖర్చు చేసిన నిధుల వివరాలను గ్రామ గ్రామాన వివరించాను. ఈ ఒక్క సిరిసిల్ల జిల్లాకు 1408 కోట్ల రూపాయల నిధులిచ్చాం. అంత పెద్ద ఎత్తున నిధులు మోదీ ప్రభుత్వం ఇస్తుందని తెలుసుకుని ప్రజలే ఆశ్చర్యపోయారు. కేంద్రం నయాపైసా ఇయ్యలేదు.. అభివృద్ధి నిధులన్నీ రాష్ట్రానివేనని కేసీఆర్, కేటీఆర్ ఇన్నాళ్లు చేసిన ప్రచారమంతా ఒట్టిదేనని ప్రజలు గ్రహించారు. బీఆర్ఎస్ మూరు?లు కూడా వాస్తవాలు గ్రహించాలి. దేశంతో రాష్ట్రానికి కూడా కేంద్రం నిధులిస్తోంది కొత్తేముందని ఇప్పుడు చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి, ఇండ్ల కోసం మంజూరు చేసిన నిధులను ఎందుకు దారి మళ్లించారో సమాధానం చెప్పాలి. 14, 15 ఆర్థిక సంఘం నిధుల్లో గోల్ మాల్ జరిగింది. మొక్కల పెంపకం కోసం ఇచ్చిన వందల కోట్ల నిధులను దోచుకుతిన్నరు ఇదేమని ప్రశ్నిస్తే జవాబు చెప్పలేక నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.

## అయోధ్య దర్శనానికి మహబూబ్ నగర్ నుంచి ప్రత్యేక రైలు



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
రామరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పిలుపు నిచ్చారు .గురువారం మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ లో తమ పార్లమెంట్ పరిధి నుంచి 1400 మంది రామ భక్తులతో అయోధ్య రామ మందిర దర్శనానికి వెళ్తున్న అస్తా స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రామ భక్తులతో మాట్లాడి క్షేమంగా దర్శనం చేసుకొని రావాలని సూచించారు.

**హోరెత్తిన జై శ్రీరామ్ నినాదాలు..**

అయోధ్య దర్శనానికి వెళ్తున్న ఆస్తా ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రారంభించిన సందర్బంగా మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో జై శ్రీరామ్ నినాదాలతో మర్మోగాయి.మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధి నుంచి అయోధ్యకు వెళ్తున్న రామ భక్తులకు భోజనం ప్యాకెట్ అరేంజ్ చేశారు.అయోధ్య రామయ్య దర్శనం కోసం వెళు న్న వారికోసం తన వంతుగా ఈ ఏర్పాట్లు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. డీకే అరుణ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో దేశంలో లోని లక్షలాది మంది రామ భక్తుల చీరకాల కల నెరవేరింది. మహబూబ్నగర్ నుంచి అయోధ్య రామయ్య దర్శనానికి ఇది తొలి స్పెషల్ రైలు చాలా మంది భక్తులు అయోధ్య దర్శనానికి వెళ్లేందుకు ఆశ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మరో రెండు రైళ్లు ఏర్పాటు చేసేలా కృషి చేస్తాను. రామ భక్తులు సంతోషంగా దర్శనం చేసుకుని తిరిగొచ్చేలా ట్రైన్స్ లో భోజనం, వసతి ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ముల్కనూర్‌లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ఉసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద గురువారం రోజు పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలకు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలుపుతూ దిష్టిబొమ్మ ధహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య,చంద్రశేఖర్ గుప్తా మాజీ మండల అధ్యక్షుడు అశోక్ ముఖర్జీ, మహిళ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, విజయ రెడ్డి, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, తాళ్లపల్లి సదానందం, ఒద్దుల సంపత్ , చిట్కూరి రామచంద్రం, మాడుగుల స్వామి, తాళ్లపల్లి కిరణ్, నేతుల మోహన్, మీసా మహేష్, మాడుగుల రాజ కొమురయ్య, పొన్నాల మురళి, గడిపే బిక్షపతి, కాంతారావు, రాజ్ కుమార్, షేద్రక్, గుడి కందుల రాజయ్య, జేమ్స్, గట్టు ప్రభాకర్, స్వామి సుమన్ కుమారస్వామి, పోగుల శ్రీకాంత్, అనిల్, చిట్కురి అనిల్, రంజిత్ చిరంజీవి నిఖిల్ గణేష్ సాయి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులను కాపాడిన యోధుడు సేవాలాల్ మహారాజ్

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
గిరిజనుల హక్కులను కాపాడి వారిని చైతన్యం చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ మహాయోధుడని మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామన్నారు. గురువారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా ఈ రోజు గడియారం చౌరస్తా వద్ద గోర్సేనా ఆధ్వర్యంలో నిర్వహించిన శోభా యాత్ర లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలు భాషా, లిపి పదికాలాలపాటు ఉండి భవిష్యత్తు తరాలకు అందించాలంటే, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, అందుకే నాతో పాటు లంబాడ ఎమ్మెల్యేలు బాలు నాయక్ , శంకర్ నాయక్ మరియు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున లంబాడీ, గిరిజన ఉద్యోగుల కు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించే విధంగా అదే రోజు క్యాజువల్ లివ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి జీవో జారీ చేశారు అని ఆయన చెప్పారు. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం మొత్తం స్వేచ్ఛగా జీవించే అవకాశం కలిగింది అని ఆయన చెప్పారు. హాస్టల్ లో ఉండి చదువుకునే విద్యార్థులు ఇతర విషయాలు గురించి ఆలోచిస్తూ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, మీ తల్లిదండ్రులు కొండల్లో గుట్టల్లో ఉంటూ, మీ భవిష్యత్తు కోసం ఎంతో శ్రమకోర్చి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆశపడుతున్నారని కాబట్టి పది సంవత్సరాలు మంచిగా చదువుకుంటే భవిష్యత్తు బంగారుమాయమై మీ తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలు నిజం అవుతాయని ఆయన తెలిపారు. ఇప్పుడు తెలంగాణ స్వర్ణయుగం అవుతుంది అని, నిరుద్యోగుల కోసం 2 లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం ఇస్తుంది అని కాబట్టి ఆ



ఉద్యోగాలకోసం కష్టపడి బాగా చదువుకోవాలని, ఉద్యోగాల కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం లేదు అని, మనకోసం మన కుటుంబ కోసం బంగారు బాటలు వేసుకుందాం అని అన్నారు. బంజారా జాతి మొత్తం ఒకే జెండా క్రిందకు రావాలని, పది వర్గాలు పది జెండాలు కాకుండా సేవాలాల్ మహారాజ్ గారి జెండా క్రిందకు వచ్చి బంజారా అభివృద్ధి కి పనిచేయాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, రమేష్ నాయక్, చంద్రనాయక్, తులసి రాం నాయక్, చత్రపతి నాయక్, కిషన్ నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
సమ్మెను పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో వాల్ పోస్టర్లతో జరిగే దేశవ్యాప్త సమ్మె అన్ని యూనియన్ల మద్దతుగా నడుస్తున్న సమ్మెను జయప్రదానికై సిఐటియు బి ఆర్ టి యు ఐ ఎన్ టి సి నాయకత్వం సమ్మె పోస్టర్లు పాట్నా కేంద్రంలో వేసి సమ్మె జయప్రదానికై పోస్టర్లతో పట్టణమంతా ముస్తాబు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి ఐ ఎన్ టి యు సి డివిజన్ అధ్యక్షులు లగ్గొని వెంకటేశం మాట్లాడుతూ ఈ పది సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం నల్లధనం బయటికి తీసుకొచ్చి ప్రతి మనిషికి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పిన ప్రభుత్వం దశాబ్దాలు గడుస్తున్న నోచుకోని పేద ప్రజలు మోడీ మాటలు వట్టి మాటలు అనుకుంటున్నారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి కార్మిక రైతు వ్యవసాయ కూలీలకు తీసుకొచ్చిన ఆర్థిక పారిశ్రామిక ప్రపంచీకరణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమ్మెలో పరిశ్రమ కార్మికులు అదేవిధంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజనం ట్రాన్స్పోర్ట్ కార్మికులు ఆటో కార్మికులు లారీ మోటార్ కార్మికులు అదేవిధంగా వేశా కార్మికులు రైతులు పారకూలీలు శ్రామిక మహిళలు పెద్ద పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ మున్సిపల్ బస్టాండ్ లో డైలీ వేస్ కార్మికులు ఎలక్ట్రిక్ బోర్డు కార్మికులు టెలికం బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ కార్మికులు పెద్ద ఎత్తున చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో జరిగే ఎటువంటి ర్యాలీ, కార్యక్రమంలో ముందు జరిగే



ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు రవీందర్ దాస్ బాలాజీ రఘుపతి పాలకూరల వెంకటయ్య మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలి

- **రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకుల డిమాండ్**

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకే టికెట్లు ఇవ్వాలని బీసీ సమాజ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని బీసీలకే ఎంపీ సీట్లు కేటాయించాలని లేనిపక్షంలో బీసీల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్ని కులాల కుల సంఘ ప్రతినిధులు హెచ్చరికలు జారీ చేశారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో బీసీ సమాజ్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ఇంకా ఎంతకాలం అగ్రవర్ణాల కింద బతుకుదామని.. రాజ్యాధికారమే ధ్యేయంగా ఇక ముందుకు వెళ్దామని ఏకవాక తీర్మానం చేయడం జరిగింది.మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో 60 నుంచి 65 శాతం ఉన్న బీసీ జనాభాలో ఇంతవరకు ఇద్దరు మాత్రమే బీసీలు పార్లమెంటు అడుగుపెట్టారని ఇది అందరూ గమనించాలని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అగ్రవర్ణ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. భారతీయ జనతా పార్టీ బీసీ ముఖ్యమంత్రి అంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ముందుకు వెళ్లిన పరిస్థితిని గమనించి ఈసారి మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని, గెలిపించే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ గాని, టిఆర్ఎస్ పార్టీ గాని ఈసారి బీసీలకే మహబూబ్నగర్లో ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని పలు కుల సంఘ ప్రతినిధులు అభ్యర్థించడం జరిగింది. చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కుల సంఘ నాయకులు



కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్లు సవారి సత్యం, ఆర్.సత్యం ,బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి శేఖర్, కుల సంఘ నాయకులు లక్ష్మణ్ గౌడ్, గంజి ఆంజనేయులుముదిరాజ్, అనిల్, ప్రణీల్ చందర్, గోపి, జుర్రు నారాయణ యాదవ్, హనుమంతు, రాములు, రజక శ్రీనివాసులు ,బుగ్గన్న, రాంచంద్రయ్య, పురుషోత్తం, లక్ష్మీనారాయణ,మహేందర్, సుకుమార్, రమణ, నదిమింటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థన మందిరాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

## అమ్మ ఒడి శ్రీనివాస్..



పరకాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) : బీఎస్పీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై దాడికి నిరసనగా పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మరియు పరకాల రెవెన్యూ డివిజన్ అధికారికి బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు అమ్మగుడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం కార్యాలయం ఎదుట నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలో క్రిస్టియన్ సోదరులు సోదరీమణులు ప్రార్థన చేసుకుంటుండగా మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరచగా విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విషయం తెలుసుకొని బిఎస్పి కార్యకర్తలు నేతలను అర్ధరాత్రి క్షతగాత్రులను ఆసుపత్రి పంపించి వైద్య సహాయం నిమిత్తం తరలించి ఆసుపత్రికి తరలించడం జరిగింది మరుసటి రోజు క్షతగాత్రులను పరామర్శించుటకు వెళ్తున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఎస్పీ రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పాస్టర్ల కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత విద్య వైద్యం ఆరోగ్యం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని భారత రాజ్యాంగ హక్కుల ప్రకారం మందిరాలకు పోలీసు భద్రత ప్రభుత్వం వెంటనే కల్పించాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.

# కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ ఏమైంది

**-ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం నిధులేవి**

**-12 శాతం రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదు**

**-ఎస్టీ అసైన్డు భూముల సంగతేం చేశారు**

**-ఎస్టీలకు ఇంటి స్థలంతోపాటు రూ.6 లక్షల ఆర్థిక సాయమేది ఎస్టీలకు 3 కార్పొరేషన్ల ఏర్పాటు ఏది బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ఎస్టీలను మోసం చేస్తోంది సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడిన సంజయ్**



కరీంనగర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్ ): గిరిజనుల ఆరాధ్య దైవం, కారణజన్ముడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని బంజారా సోదరులందరికీ శుభాకాంక్షలు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చి 10 కోట్ల మంది గిరిజన ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా మాట్లాడుకునేలా చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్. కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో ప్రత్యేకతను చాటుకునే బంజారా జాతికి సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు. అటు బ్రిటీష్ పాలకులు, ఇటు ముస్లిం పాలకుల మత ప్రచారంతో అనేక ఇబ్బందులు పడ్డ బంజారా సమాజాన్ని తన ధర్మ ప్రచార బోధనలతో సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు సేవాలాల్ తెలుగు బిడ్డ అనంతపురం జిల్లా కావడం మనందరికీ గర్వకారణం. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ యావత్ బంజారా జాతికి ఆదర్శప్రాయం. చరిత్రను పరిశీలిస్తే వీరోచిత పోరాటాల చరిత్ర గిరిజనుల సొంతం. ఆనాడు మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గిరిజనులది. అంతటి నేపథ్యమున్న గిరిజనులు గత 10 ఏళ్లుగా కేసీఆర్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోకపోవడం బాధాకరం,గిరిజనులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తానని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే, కాంగ్రెస్ సైతం అదే బాటలో నడుస్తున్నట్లు కన్పిస్తోంది. అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తానని ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇల్లులేని ప్రతి ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు రూ.6 లక్షల సాయం అందిస్తానని హామీ ఇచ్చి అమలు చేయడం లేదు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీల్లో ఇంతవరకు ఒక్కటి కూడా అమలు చేయలేకపోయింది. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానని, పోడు భూములకు పట్టాలిస్తానని మాట ఇచ్చి తప్పిన మోసగాడు కేసీఆర్, కాంగ్రెస్ సైతం అవే హామీలను ఇచ్చి అమలు చేయకుండా మాటతప్పింది.. ఎస్టీలకు 3 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఆచరణలోకి తేలేకపోయింది.

# మధుర జ్ఞాపకాలను మిగిల్చిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



కరీంనగర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ ): పాఠశాల విద్య మధురాను భూతులను మిగులుస్తాయని చాలా కీలకంగా వ్యవహరిస్తు న్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి స్థానిక దేశరాజ్పల్లిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో ఆల్ఫోర్స్ హై స్కూల్ సిబిఎస్ ఈ అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ స్టేట్ బోర్డ్ కొత్తపల్లి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యా యులు నిర్దేశించినటువంటి మార్గదర్శ కాలను చక్కగా పాటించాలని లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. 10వతరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్ట మొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. ఎంతో మంది మహానుభావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంబించిన విధానాలను చాలా బాగా అమలుపర్చి ఉత్తమంగా ఉండాలని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి ని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరిని అలరించాయి.

# నడికుడ నూతన ఎంపీడీవో గా శ్రీనివాస్



పరకాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) : నడి కూడ మండల నూతన ఎంపీడీవో గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా నడి కూడ ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ బదిలీపై వెళ్లగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నడికుడా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని నా బాధ్యతలను వమ్ము కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని వారు అన్నారు. నూతన ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసు ను మండల ప్రజా పరిషత్ అధికార బృందం ఉపాధి హామీ అధికార బృందం పలువురు ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఎంపీడీవో కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు సన్మానం



కేసముద్రం ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్): బీఆరెస్ నుంచి రెండోసారి రాజ్యసభకు నామినేట్ అయిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, వేం రామచంద్రారెడ్డి, నారాయణపురం ఎంపీటీసీ ధరావత్ రవి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ కన్నా యాకయ్య తదితరులు హైదరాబాద్ వెళ్లి శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

**- అలరించిన నృత్య ప్రదర్శనలు**



కేసముద్రం ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్): కేసముద్రం మండలంలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా జరిగింది.విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేసముద్రం (స్టే ) కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడారు. చిన్న వయస్సులోనే పిల్లలు ఎంతో క్రమశిక్షణతో పాఠాలు చెప్పడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల బోధన, వివిధ దేశభక్తి అభ్యుదయ గేయాలు, నృత్యాలు ఎంతగానో అలరించాయన్నారు.విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభను, ఉపాధ్యాయులను అభినందించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. దుగ్గి రమాదేవి,పి ఆర్ సి లు ఎస్కే.సుల్తానా, బి.స్వాతి, ఉపాధ్యాయుడు గన్నె యాదగిరి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వద్దిరాజు రవిచంద్రకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని మున్నూరు కాపు సామాజిక వర్గం కు బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపీట వేసి రాజ్యసభ సభ్యులుగా "వద్దిరాజు రవిచంద్ర" కు మరో మారు అవకాశం కల్పించినందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు మున్నూరు కాపు మేడ్చల్ జిల్లా యూత్ కన్వీనర్ పుప్పాల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అన్నీ తామై ముందుండి నడిపించిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తూ మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి చేసిన అతి తక్కువ వారిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒకరన్నారు. ఈ సందర్భంగా వారికి మున్నూరు కాపు పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిని శ్రీనివాస్, అవచర్ల లక్ష్మీనారాయణ, ఆకుల రాజ్ కుమార్, కొరమొని చంద్ర శేకర్, ముకుంద రావు, తాటి రవికుమార్, కిరణ్ కుమార్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు





**-పరిశ్రమకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని డిస్ప్లే చేయాలి**
**-లేబర్ గ్రీవెన్స్ సెల్ తప్పకుండా ఏర్పాటు చేయాలి**
**-టిఎస్ ఐ ఐ సి ఆధ్వర్యంలో రెస్క్యూ కమిటీ ఏర్పాటు**
**కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి,ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):**
నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పి రూపేష్ తో కలిసి పటాన్చెరువు మండలంలోని పాశం మైలారంలో టి ఎస్ ఐ ఐ సి, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక ,కార్మిక, వైద్య ఆరోగ్య,తదితర శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాలిబరీస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ప్రమాదం జరిగినపుడు ఐలా తరఫున ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఆయా శాఖల అధికారులు ఏ విధంగా రెస్పాండ్ అయ్యారు? ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ప్రమాదం జరగడానికి గల కారణాలేంటి? ఆయా విషయాల పై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఫైర్ సేఫ్టీ మెజర్స్ లేని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న కంపెనీలను మూసివేయాలన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అన్ని కంపెనీలను తనిఖీ చేసి, పూర్తి నివేదికను అందజేయాలన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా లేబర్ గివెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని, వాటిని కార్మిక, టి ఎస్ ఐఐ సి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. జడ్ఎం టి ఐఐ సి ఆధ్వర్యంలో ఐలా, అనుబంధ శాఖల అధికారులతో రెస్క్యూ కమిటీ ఏర్పాటుచేసి, ఎవరెవరు ఏం చేయాలన్న విధులను పేర్కొనాలని సూచించారు. సంబంధిత కమిటీ అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలు పాటిస్తున్నాయా లేదా పరిశీలించాలని, నిబంధనల ఉల్లంఘిస్తున్న పరిశ్రమలను మూసి వేయాలన్నారు. పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలను, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, భవన సెట్ బ్యాక్, కార్మిక సంక్షేమం కు తీసుకుంటున్న వివరాలు, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన కంపెనీ యజమాని, అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్లను కంపెనీ ముందు, ఆఫీస్ గోడపై డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాపర్టీ టాక్స్ కట్టని కంపెనీలను మూసి వేయించాలని, ట్యాక్స్ కట్టిన తర్వాతే ఓపెన్ చేయాలని టి ఎస్ ఐఐ సి అధికారులకు సూచించారు. ఆయా పరిశ్రమలు పిసిబి నిబంధనల మేరకు పనిచేసేలా చూడాలని, ప్రజల ప్రాణాలకు హాని కల్పించే విధంగా ఉల్లంఘనలు జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని పి సి బి అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తున్న పరిశ్రమల యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. లైసెన్సు అన్నింటిని చెక్ చేయాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారికి సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ,ఎస్పీ, ఆయా అధికారుల బృందం మంగళవారం రాత్రి ప్రమాదం జరిగిన సాలిబరీస్ పరిశ్రమను పరిశీలించారు. వైటాల్, వెంకల్ కెమికల్ ఫ్యాక్టరీ,అరబిందో పరిశ్రమలను తనిఖీ చేశారు. అరబిందో పరిశ్రమలో ఫైర్ సేఫ్టీ నిబంధనలకు సంబంధించి సర్ ప్రైజ్ మాక్ డ్రిల్ చేయించి పరిశీలించారు. నిబంధనల ఉల్లంఘనలు గమనించిన పరిశ్రమలపై తక్షణమే పిసిబి ,రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశించారు. పరిశ్రమ కాలుష్యం చెరువులోకి వదులుతున్న సంబంధిత కంపెనీ పై చర్యలు తీసుకోవాలని పి సి బి అధికారులకు సూచించారు. ఎస్పీ రూపేష్, రెవెన్యూ డివిజ నల్ అధికారి రవీందర్ రెడ్డి, పరిశ్ర మల శాఖ జిఎం ప్రశాంత్, ఆయా అనుబంధ శాఖల అధికారులు, ప్రతినిధులు, పటాన్చెరు డి.ఎస్.పి, తదితరులు పాల్గొన్నారు.





# జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి వివాహిత మృతి



**జమ్మికుంట, ఫిబ్రవరి15( నినాదం న్యూస్ ):** గ్రామంలోని ఇరుగు పొరుగువారి జీవితం వలే తను ఆరోగ్యంగా ఉండడం లేదని జీవితంపై విరక్తితో ఓ వివాహిత పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.. మృతురాలి తల్లి షేక్ హైదర్ బీ, వీణవంక ఎస్ఐ వంశీకృష్ణ తెలిపిన కథనం ప్రకారం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ నజీర భర్త సయ్యద్ వలి 20 సంవత్సరాల యువతి బుధవారం ఉదయము సుమారు 7 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో మానసికంగా స్థితి బాగులేక, తను అందరి లాగా ఆరోగ్యంగా ఎందుకు లేనని జీవితం పై విరక్తి చెంది ఎదో పురుగుల మందు త్రాగగా గమనించిన ఇరుగు పొరుగు వారు చికిత్స గురించి జమ్మికుంట లోని విజయ సాయి ఆసుపత్రి లో చేర్పించగా చికిత్సా పొందుతూ గురువారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు చనిపోయిందని తెలిపారు.. మృతురాలికి గత ఏడు నెలల క్రితం వివాహం కాగా భర్త సయ్యద్ వలి వివాహమైన రెండు నెలలకే జీవన ఉపాధి కోసం దుబాయ్ వెల్లినట్లు సమాచారం..మృతురాలి తల్లి షేక్ హైదర్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్ఐ వంశీకృష్ణ, తెలిపారు..

# ఎర్రకుంట చెరువు సాంతం కబ్జాల మయం

**-అక్రమార్కులకు అండగా ఉండి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.**

**-నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ.**





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ సర్వే నెంబర్ 134 నందుగల ఏకైక ఎర్రకుంట చెరువు కబ్జాదారులు కుంట మొత్తం కబ్జాలకు గురికావడంతో స్థానిక ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భూములకు రెక్కలు రావడంతో చెరువులు కుంటలు డ్రైనేజీ స్థలాలు ప్రభుత్వ భూములను రాత్రికి రాత్రే కబ్జా చేసి వారి పేరున డాక్యుమెంట్స్ సృష్టించుకోవడం ప్రత్యేకతగా సంతరించుకున్నది. కుంటలు, చెరువులు నిరంతరంగా కబ్జాల గురి కావడం కాకుండా చెరువు ఎఫ్ టి ఎల్ /భఫర్ జోన్ లో మ్యాప్స్ కన్స్ట్రక్షన్ కి హెచ్ఎండిఏ /మున్సిపల్ అధికారులు అక్రమ అనుమతులు ఇవ్వడంపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకుల ప్రత్యక్ష/ పరోక్ష సహకారం రెండో డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్ భార్య పేరు మీద సర్వేనెంబర్ 336 లో రిజిస్ట్రేషన్ చేసుకొని సర్వే నంబర్ 334, 335 నందు నిర్మాణం అనుమతులు పొందడంపై బీజేపీ నాయకులు చెరువు అక్రమాలను పరిశీలించి నిరసన తెలిపారు. చెరువును కాపాడి చర్యలు తీసుకోవాలని, చెరువుల కబ్జాలు అక్రమ నిర్మాణాలపై అధికారులు, టిఆర్ఎస్ నాయకులు కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రగతి నగర్ లో ఉన్న ఏకైక చెరువు ఎర్రకుంట (10,2800/ఈ/17) హెచ్ఎండిఏ అధికారులు 2014 లో 2,033 ఎకరాల విస్తీర్ణంతో నోటిఫికేషన్ 2016 జారీ చేయడం జరిగింది. అంతేకాకుండా 2,033 ఎకరాల్లో ఐరన్ ఫెన్సింగ్ వేసి రక్షించడం కాకుండా, ప్రభుత్వ భూమి అని బోర్డులు సహితం ఏర్పాటు చేశారు. 2020,2021, 2022 సంవత్సరాలలో చెరువులో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రక్షించారని పేర్కొన్నారు. గత 6నెలలుగా చెరువు పెన్సింగ్ తొలగించి, 5 ప్రాంతాల్లో చెరువు ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ ఆక్రమించుకొని సిమెంట్ ఫెన్సింగ్ చేసుకోవడం ను చూస్తూ కూడా మిన్న కుండడంలో అధికారుల నిజాయితీని శంకించవలసిస్తుందని తెలిపారు. ఎర్రకుంట చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ ఆక్రమించుకొని పక్కనే ఉన్న సర్వే నెంబర్ 48,49 చూపిస్తూ ఇరిగేషన్ శాఖ నుండి ఎన్వోసీ (ఎన్ ఓ సి) లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల ఉదాసీన వైఖరికి నిదర్శనమన్నారు.

# బిట్స్ పాఠశాల విద్యార్థుల పాలిట శాపం...

- **ప్లాస్టిక్ కవర్ల పొగతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న చిన్నారులు...**
- **నిర్లక్ష్యం వీడని పాఠశాల యజమాన్యం..**
- **పట్టించుకోని మున్సిపల్ అధికారులు..**



**పరకాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణం లోని హుజురాబాద్ రోడ్ బిట్స్ పాఠశాల విద్యార్థుల పాలిట శాపంగా మారింది పాఠశాలలోని చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్స్ ఎదురుగా కుప్పలు కుప్పలుగా చెత్త పోయడం దానిని మునిసిపాలిటీ సిబ్బంది తగులబెట్టడం వల్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులుఆ పొగతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు పాఠశాల ఎదురుగా చెత్త పోసేది ఎవరు ఒకవేళ పాఠశాల వాళ్లే అయితే మునిసిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారు. అని చిన్నారుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిట్స్ పాఠశాల యజమాన్యం మరియు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన చిన్నారులు అనారోగ్య పాలు కావడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పట్టణం అవతల పోయాల్సిన చెత్త మరుగున పడుతుంటే శానిటేషన్ శాఖ వాళ్ళు ఎందుకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పుడు ప్లాస్టిక్ కవర్లు ,చెత్త కాలబెట్టడం వల్ల వచ్చే వాయువులు పాఠశాల లోని చిన్న పిల్లలు అస్వస్థతకు గురి అయ్యే ప్రమాదం ఉంది. అది కాకుండా పక్కనే పెట్రోల్ బంక్ దగ్గరలో ఉన్నది. ఇది ఇంకా చాలా ప్రమాదం అని తెలిసినా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బిట్స్ పాఠశాల యజమాన్యం పాఠశాల ఎదురుగా చెత్త పోయకుండా మునిసిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు

# అన్యక్రాంతానికి గురి కాకుండా పరిరక్షించుకోవాలి

- **మినీ స్టేడియాన్ని తలపించేలా క్రీడా ప్రాంగణ అభివృద్ధి కి 30 లక్షల నిధుల మంజూరు..**
- **10 లక్షలతో చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
- **ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఖాళీ ప్రదేశాన్ని సుందరీ కరణ చేయాలి**
- **• ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చేసి ప్రభుత్వ కార్యలయాల నిర్మాణాలకు సిద్ధం చేయాలి**
- **ఎన్ ఏ సి బిల్డింగ్ నిర్మాణానికి రెండున్నర ఎకరాల భూమి గుర్తింపు**
- **చదువు మీ భవిష్యత్తును నిర్ణహిస్తుంది 10 వ తరగతి విద్యార్థులతో : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 నినాదం న్యూస్ :** కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతానికి గురి కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.గురువారం కాటారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని క్రీడా ప్రాంగణాన్నీ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధి కి 30 లక్షల నిధులు మంజూరు అయినందున 10 లక్షల వ్యయంతో చుట్టు ఇనుప కంచెను ఏర్పాటు చేసి 20 లక్షలతో మైదానంలో 50 లేదా 60 మంది కూర్చోని క్రీడలను వీక్షించేలా మెట్లు నిర్మాణం చేయాలని క్రీడా మైదానంలో ఆయా రకాల క్రీడలను ఆడేందుకు గాను పలు మౌళిక సదుపాయలు కల్పనకు కృషి చేయాలని క్రీడా సామగ్రిని భద్రపరిచేందుకు వీలుగా ఒక మినీ బిల్డింగ్ ను నిర్మాణం చేయాలన్నారు. ముఖ్యంగా క్రీడల్లో యువత ఆసక్తి చూపేలా, వాలి బాల్,బాల్ బ్యాట్ మెంటన్, క్రికెట్ క్రీడలకు ప్రాముఖ్యత నిచ్చేలా క్రిడా ప్రాంగణాన్ని నెలకొల్పాలని అంచనా వ్యయాన్ని రూపొందించి త్వరితగతిన పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఖాళీ ప్రదేశాన్ని పూలు పండ్ల చెట్లతో సుందరీ కరణ చేయలన్నారు మండల కేంద్రంలోని 5 ఎకరాల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చేసి ఇర్రిగెషన్ శాఖ నుండి ఎన్ ఓ సి తిసుకుని పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం భూమిని వినియోగించుకోవలన్నారు .కాటారం మండలం లోని మద్దులపల్లి గ్రామ శివారులో గల రెండున్నర ఎకరాల ఫారెస్ట్ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఎం ఏ సి బిల్డింగ్ నిర్మాణానికి వినియోగించాలని కలెక్టర్ అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి 10 వ తరగతి విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, బయో సైన్స్ పాఠాలను బోధించి వచ్చే నెలలో జరిగే 10 వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు సాయిలు,ఆశోక్ ఎం పి పి సమ్మయ్య, తాశీల్దార్ నాగరాజు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన పని తీరు మారదు.



**ధర్మారం ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** ప్రభుత్వాలు మారిన పనితీరు మారడం లేదు గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే తంతు పరిపాటిగా మారింది. అదే పత్తిపాకలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ పరిస్థితి. ఈ టవర్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు అందరూ ప్రైవేటు టవర్ కంపెనీలకు వెళ్ళిపోతున్న ఇందులో పనిచేస్తున్న ఉద్యోగస్తులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు అదేవిధంగా ఫోన్ మాట్లాడుతుండగా కూడా కరెంటు పోయిందంటే సిగ్నల్స్ అందక, ఫోన్ కట్ అవుతుంది. ఒక్కొక్కసారి కరెంటు ఉన్న సిగ్నల్స్ అందక,. ఇలా నానా అవస్థలు పడుతున్నారు. నర్సింగాపూర్ లో యూనియన్ బ్యాంకు సేవలు కూడా అంతరాయం కలుగుతుందని బ్యాంక్ సిబ్బంది తెలిపారు ఇంత జరుగుతున్న గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే తంతు ఎంతోమంది బిఎస్ఎన్ఎల్ సిబ్బందికి ఈ పరిస్థితి చెబుతున్న వారి పనితీరులో మాత్రం మార్పు రావడం లేదనీ. వినియోగదారులు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయం పైన జే టి ఓ తిరుపతిని వివరణ కోరగా బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రాబ్లం ఉన్నది వాస్తవ మేనని దీనిని త్వరలోనే జనరేటర్ సౌకర్యం కల్పించి కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.

## పదో తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**సిర్పూర్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండల కేంద్రంలో గురువారం ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ బృందం పరిశీలించింది. విద్యార్థుల అంతర్గత మార్కులకు సంబంధించిన రికార్డులను వారు క్షుణ్ణంగా పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ టోమ్ కు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు ఎం. శ్యామ్ రావు, బి.రామచందర్ పాల్గొన్నారు.

# అద్భుతమైన ఆయుర్వేద వైద్య సేవలు

**ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల ఆయుర్వేద సిద్ధ వైద్య నిపుణుల సమ్మేళనం.**

**క్యాన్సర్ తదితర అన్ని వ్యాధులకు ఆయుర్వేద వైద్యం.**

**నేడు కంటి జబ్బులు, కంటి చూపు కోసం.. ఉచితంగా "ఐ డ్రాప్స్"**

**మిర్యాలగూడ ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** పేదలకు అద్భుతమైన ఆయుర్వేద వైద్యంతో అన్ని వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయుర్వేద సిద్ధ వైద్య నిపుణులు కాళహస్తి మనోహర స్వామి తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని యాద్గర్ పల్లి గ్రామంలో గల శుభోదయం ఫంక్షన్ హాల్ లో శ్రీ శ్రీ శ్రీ స్వామి శివానంద పరమహంస సిద్ధాంతి, ఆయుర్వేద సిద్ధాంతి, ఆయుర్వేద సిద్ధ పారంపర్య తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఆయుర్వేద సిద్ధ వైద్య సపుణుల సమ్మళనం జరగింద. ఈ సందర్భంగా ఆయుర్వేద సిద్ధ వైద్య నిపుణులు కాళహస్తి మనోహర స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మనుషుల్లో పిత్తం,వాతం, కపం అనే దోషాల్లో సమతుల్యత లోపిస్తేరోగాలు చుట్టుముట్టుతాయన్నారు. వాటిని అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ని మందులు వాడినా తగ్గని రోగాలను ప్రకృతి నిరోధిస్తుందన్నారు. అలాగే ప్రకృతిలోని ప్రతి మొక్కలోనూ ఔషధ గుణాలు ఉంటాయన్నారు. మహిళల గర్భ దోషాలను గరిక ఆకుతో నివారించవచ్చున్నారు. అలాగే గడ్డిచేమంతితో ఫైల్స్ నయం చేయవచ్చున్నారు. ఆయుర్వేదంతో క్యాన్సర్ బారిన పడిన వారిని సైతం బ్రతికించవచ్చని తెలిపారు. అనేక వ్యాధులకు ఆయుర్వేద వైద్యంతో నయం చేయవచ్చున్నారు. ప్రాచీన కాలం నుంచే ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యత గాంచిందన్నారు. అందుకే ప్రాచీన వైద్యాన్ని ప్రజల మంచి కోసం ఉపయోగించడంతో పాటు భావితరాలకు అందించాలనే సంకల్పంతోనే ప్రత్యేక సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనేదే లక్ష్యం అని ఆయుర్వేద వైద్యం గురించి ప్రతి ఒక్కరూ



తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, ఏ వ్యాధి అయినా ఆయుర్వేద వైద్యంతో చికిత్స చేయవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఆయుర్వేద సిద్ధ పారంపర్య వైద్యులు కృష్ణంరాజు, రవికుమార్, సురేందర్ నాయుడు, సురేష్ ఖాదర్, వాసు, మిర్యాలగూడ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు తదితరులు ఉన్నారు.

**-నేడు కంటి జబ్బులు, కంటి చూపు కోసం..**

**ఉచితంగా "ఐ డ్రాప్స్"**

కళ్ళకు సంబంధించిన రుగ్మతలు ఉన్న వారికి, కంటి చూపు సరిగా కనబడని వారికి ఈనెల 16న (శుక్రవారం) సాయంత్రం మూడున్నర గంటల నుంచి ఆరున్నర గంటల వరకు మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి రోడ్డు లో ఉన్న శుభోదయం కన్వెన్షన్ హాల్లో ఉచితంగా "ఐ డ్రాప్స్" కళ్ళలో వేయనున్నట్లు ఆయుర్వేద గురూజీ మనోహర్ స్వామి తెలిపారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల కంటి జబ్బులు, కంటి చూపు సరిగా కనబడని వారు సద్వినియోగం చేసుకోవాలని మనోహర్ స్వామీ కోరారు.

## గ్రామస్తులకు అందుబాటులో క్లినిక్ ఏర్పాటు అభినందనీయం

### టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ నాతరి స్వామి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామస్తులకు క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి అభినందించారు.స్థానిక తిరుమల హిల్స్ లో శ్రీలక్ష్మి క్లినిక్ ను గురువారం ఆయన ప్రారంభించిన అనంతరం డాక్టర్ అమర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ గ్రామ పంచాయతీ పరిధిలో క్లినిక్ ప్రారంభించడం శుభ ప్రదమని,కన్నాల,లక్ష్మి పూర్ గ్రామాల ప్రజలు అందుబాటులో వైద్య ఆసుపత్రి లేక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ప్రాంతంలో క్లినిక్ ప్రారంభించడం గ్రామ పంచాయతీ ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు.కన్నాల గ్రామపంచాయతీలో స్వతహాగా ఒక ఆసుపత్రి నిర్మించి పేద ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని,అదేవిధంగా డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా పేదల ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తు అందరి మన్ననలు పొందాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాల పరిమితి తగ్గించి జూనియర్ అధికారులకు పదోన్నతి కల్పించాలి



**రామగిరి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కోల్ ఇండియా మాదిరి సింగరేణి సంస్థలో కూడా అధికారుల పదోన్నతిలో కాలపరిమితిని తగ్గించి జూనియర్ అధికారులకు పదోన్నతి కల్పించాలని గురువారం ఆర్జీ-3, ఏపిఏ ఏరియాల ఇంటర్నల్ అండర్ మేనేజర్లు ఇంజనీరర్లు వెల్ఫేర్ ఆఫీసర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్. వెంకట రమణకి వినతి పత్రం అందజేశారు. 2007 నుండి కోల్ ఇండియాలో ఇంటర్నల్ అండర్ మేనేజర్లు, ఇంజనీరర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లకీ సంవత్సర కాలం పూర్తికాగానే ఇ-2 నుండి ఇ-3 కి పదోన్నతి కల్పిస్తున్నారని, కానీ సింగరేణి లో ఇ-2 నుండి ఇ-3 కి మూడు సంవత్సరాల కాలపరిమితో పదోన్నతి కల్పిస్తూన్నారని అవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా మాదిరి సింగరేణి సంస్థలో కూడా అధికారుల పదోన్నతిలో కాలపరిమితిని తగ్గించి పదోన్నతి కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్లు అండర్ మేనేజర్లు, ఇంజనీర్లు నర్సింహమూర్తి, కుమారస్వామి, షరీఫ్ , పిట్టల రమేష్ , కేత అనిల్ కుమార్, విజయ్ కుమార్ సోనీ, కోట రమేష్, క్రాంతి కుమార్, వినోద్ రావు, అశోక్ రెడ్డి, అనుంతుల శ్రీనివాస్, రవి, రమేష్ , సంజయ్, అజయ్, వెంకటేశం, కృష్ణమూర్తి, శ్రీధర్,పి రాజేశంలు పాల్గొన్నారు.

## (నామ్) ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ )** క్యూబ్ రూట్స్ ఫౌండేషన్, నార్కెట్ పల్లి - అద్దంకి-మేదర్ మెట్ల (నామ్) ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ వారు సంయుక్తంగా మిర్యాలగూడలోని వైష్ణవి గ్రాండ్ హెటల్లో స్కాలర్ షిప్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు . కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా, 21 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 31 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు, పై చదువుల కోసం ఒక్కొక్కరికి రూ 10,000 చొప్పున స్కాలర్ షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాజన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ప్రముఖుల నుండి స్కాలర్ షిప్ చెక్కును అందుకుంటూ విద్యార్థులు ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు , రెసిడెంట్ ఇంజనీర్ అరుణ్ చక్రవర్తి, (సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %డ% ఎస్ ఐ హెడ్, క్యూబ్ హైవేస్)అనూజ్ మైత్రి మరియు కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ మరియు నార్కెట్ పల్లి -అద్దంకి-మేదర్ మెట్ల (నామ్) ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ వారు సంయుక్తంగా 2019 నుండి ఇప్పటివరకు 353 స్కాలర్ షిప్ లను పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు,స్థానిక యువత కొరకు మూడు ఉచిత కంప్యూటర్ కేంద్రాలను నిర్వహించడం , ఫర్నిచర్ కు సదుపాయం కల్పించడం వంటి కమ్యూనిటీ కార్యక్రమాల కొరకు క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ మరియు నార్కెట్ పల్లి -అద్దంకి-మేదర్ మెట్ల (నామ్) ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ చురుకుగా పనిచేస్తోందని తెలియజేశారు. అలాగే, ప్రభుత్వ ఆసుపత్రులకు మెడికల్ కిట్లు, శానిటైజర్లు, మాస్కు, గ్లౌజులు, ఫేస్ షీల్డ్, పీపీఈ కిట్లను అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ ప్రాజెక్ట్ హెడ్ నర్సింగరావు, టి.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు, ఇతర నామ్ సిబ్బంది టోల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, మేఘన, షాహిదుల్ల, మధార్ ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సంక్షేమమే మాజీ సర్పంచ్ దంపతుల లక్ష్యం

- బాలికల పేరు మీద ఎల్ఐసి పాలసీలు
- గతంలో స్కూల్ వ్యాన్, అంబులెన్స్ సౌకర్యం
- సొంత నిధులతో గ్రామస్తులకు సేవలు
- ఇందిరానగర్ గ్రామ మాజీ సర్పంచ్ కోడిగూటి శారద - ప్రవీణ్





**జమ్మికుంట,ఫిబ్రవరి15( నినాదం న్యూస్ ):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఇచ్చే నిధులు ఆశపడకుండా తన సొంత ఆస్తులను దార దత్తం చేసుకుంటూ గ్రామపంచాయతీ పరిధిలోని శాలపల్లి- ఇంద్రనగర్ ప్రజలకు సేవలు అందించే లక్ష్యంతో గురువారం హుజురాబాద్ మండలం శాలపల్లి- ఇంద్రనగర్ మాజీ సర్పంచ్ కోడిగూటి శారద - ప్రవీణ్ గ్రామంలో చదువుతున్న 30 మంది బాలికల పేరు మీద గొప్ప పథకాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో నిరుపేదలైన కుటుంబాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్నటువంటి 30 మంది బాలికలకు ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీని 5500/- కాగా మొత్తము 1 లక్ష 65 వేల రూపాయలు చెల్లించి ప్రతి ఒక్క బాలికకు తన సొంత డబ్బుతో పాలసీలను తీసుకొని గురువారం రోజున కొంతమంది విద్యార్థులకు ఎల్ఐసి బాండ్లను అందించారు. మిగిలిన బాలికలకు మార్చి 5 లోపు ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీని బాండ్స్ అందజేస్తానని తెలిపారు.. ఈ పాలసీ ద్వారా విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్యను అభ్యసించడానికి నిరుపేదలైన తల్లిదండ్రులు చదివించని యెడల ఈ ఎల్ఐసి పాలసీ ద్వారా భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించడానికి ఉపయోగపడుతుందన్నారు.. అంతేకాక 21 సంవత్సరాల తర్వాత ప్రతి విద్యార్థికి సుమారు రెండు లక్షల 80 వేల నగదు ఎల్ఐసి నుండి వస్తుంది అని తెలిపారు బాలికల కుటుంబ సభ్యులకు బాసటగా నిలిచారు.. ఈ 30 బాలికలకు ప్రతి ఏటా తానే ప్రీమియం చెల్లిస్తానని తెలిపారు..గతంలో గ్రామ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడం కోసం సొంత డబ్బులతో అంబులెన్స్ కొనుగోలు చేసి రోగులకు ఉచిత సేవలు అందిస్తున్నారు.. నిరుపేద ఆడపడుచుల వివాహాలకు పుస్తె మట్టెలు అందించడం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నారు.. నిరుపేదలు ఎవరైనా జీవనం కొనసాగించడానికి ఇబ్బందిగా ఉందని ఇంటి వైపు వెళితే వారికి కావలసిన బియ్యాన్ని కూడా అందించి బాసటగా నిలుస్తున్న మాజీ సర్పంచ్ దంపతులు అని గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు వారి సేవలను కొనియాడుతున్నారు కొన్ని కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం కంటే సర్పంచ్ ఏ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ ప్రజల కోసము డబ్బుకు వెనకాడకుండా సేవలను అందిస్తున్నారని అభినందించారు.. శాలపల్లి ఇంద్రనగర్ ప్రధాన రహదారిపై నేతన్న విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలను కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేసి నేతన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.. అంబేద్కర్ జయంతిన రోజున అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ముహూర్తం ఖరారు చేశారు.. రాష్ట్ర ప్రభుత్వాలే చేయలేని పనులను ఒక సర్పంచిగా తన స్థాయికి మించి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రతినిధిని చూసి రాష్ట్ర నాయకులు నేర్చుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. .ఇన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న మాజీ సర్పంచ్ కోడిగూటి శారద - ప్రవీణ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ గద్దల శ్రీనివాస్, విద్యార్థినిల కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## వంటగదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాను: ఉమ్మడి జిల్లా ఎం ఎల్ సి దండె విఠల్.



**మంచిర్యాల, ఫిబ్రవరి15( నినాదం న్యూస్ ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గ రాజా రాజేశ్వరి దేవాలయం ఆవరణలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి జిల్లా ఎం ఎల్ సి దండే విఠల్ ను ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి వంటగదుల నిర్మాణానికి10లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన బుగ్గ దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం వంటగదుల నిర్మాణానికి తన ఎం ఎల్ సి కోటా నిధుల నుండి 10లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఆలయ ఆవరణలో వంటగదుల నిర్మాణం విషయంలో అడగగానే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎం ఎల్ సి కి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి





- **సేవలాల్ మహారాజ్ సన్మార్గంలో గిరిజనులు నడుచుకోవాలి.**
- **సేవలాల్ మహారాజ్‌కు నిత్య పూజలు జరపాలి**

**డోర్నకల్ (మరిపెడ) ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బోటియా తండా గ్రామ పంచాయతీ జమ్మికుంట తండాలో నిర్మించి గత అనేక సంవత్సరాల నుండి సేవాలాల్ భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతిని పురస్కరించుకుని సేవాలాల్ సమితి అధ్యక్షులు భోజ్య నాయక్ ఆధ్వ ర్యంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన భోగ్ బండార్ ను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనులు ఒకే చోట స్థిర నివాసం ఉండే విధంగా ఐక్యమత్యంగా నడుచుకునే విధంగా సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు. గిరిజనుల అభ్యున్నత కోసం సేవాలాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారని, గిరిజనులు ప్రతి ఒక్కరూ సేవాలాల్ చిత్రపటాన్ని ప్రతిరోజు పూజించి, సేవాలాల్ చేసిన మంచి పనుల్లో కొన్ని అయినా మనము చేయాలన్నారు. భవిష్యత్ తరాల యువతి యువకులకు సేవాలాల్ గిరిజన జాతికి చేసిన మంచిని గుర్తు చేయాలన్నారు. ప్రజల సమస్యలను తీర్చడంలో సేవాలాల్ ఎంతో శ్రమించారన్నారు.

మద్యాన్ని, మాంసాన్ని ముట్టుకోకుండా మ్యారమా యాడికి సేవలు చేశారన్నారు. రాళ్లను, రప్పలను దేవుడు అని కొలిచి జీవహింస చేయకూడదన్నారు. సేవాలాల్ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ నిధుల నుండి సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, లింగారెడ్డి, సిరాజ్, వెంకట సాయి, దశరథ, మనోజ్ బుచ్చిబాబు, వీరభద్రం, అనిల్ యాదవ్, నరేష్, మంగీలాల్, విష్ణు, విజయ్, పాప, వినోద్, బానోత్ కిషన్ సింగ్, సేవాలాల్ సమితి అధ్యక్షులు భోజ్య నాయక్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, హరిలాల్, ఆంగోత్ వెంకటి, గూగులోత్ శంకర్, డి ఎస్ చంద్రు, జాటోత్ మాన్సింగ్, డీఎస్ మోహన్, బానోత్ హేమ, ధరావత్ వెంకన్న, గూగులోతు శ్రీను, ఆంగోత్ రవి, డిఎస్ సైదులు, గ్రామ పెద్దలు, మహిళలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# రేపాలలో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

**మునగాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని రేపాల లో గురువారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు వరికేల రమేష్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో రేపాల గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలని రేపాలకి అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, ఎంపీటీసీ సోమపొంగు మోహన్, రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఉపాధ్యక్షులు మెగిలచర్ల రాజేష్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గండు జితేందర్, శివాలయం చైర్మన్ మెరుగు



ముత్తయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మోహన్ రెడ్డి, చిట్యాల ప్రభంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లి అమృత రెడ్డి, పల్లి జాన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణపై గ్రామసభ

**మంథని ఫిబ్రవరి 15( నినాదం న్యూస్):** జాతీయ రహదారి నెంబర్ 163జీ నిర్మాణం కొరకు చేయనున్న భూసేకరణలో భాగంగా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ గురువారం గ్రామసభ నిర్వహించారు. కేశనపల్లి గ్రామంలో భూసేకరణ సంబందించి అవార్డు విచారణ నిర్వహించారు. ఈ గ్రామసభలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్సిటి ఎన్ఏ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి ఉదయ్ కుమార్, ఆర్ఐ భవానీ ప్రసాద్, శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గన్నారు.



## ఇంటి పరిసరాలను
# పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### - ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



**రామగిరి ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** రామగిరి మండలం గురువారం జరిగిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా చివరి రోజు గ్రామసభలు కావడం తో రామగిరి మండలం కల్వచెర్ల , బుధవారం పేటలో గ్రామసభ లాలో పాల్గొన రామగిరి ఎంపీపీ దేవక్క కొమురయ్య గౌడ్. వారు మాట్లాడుతూ మురికి కాలువలు, ఇంటి పరిసరాలను, పారిశుధ్రమగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అన్ని గ్రామాలలో దోమల నివారణ శానిటైజింగ్ చేపట్టిలనీ స్పెషల ఆఫీసర్లకు సూచించారు. కార్యక్రమలో ఎంపీటీసీ కొట్టె సందీప్, ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శి లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి ఎంపీడీఓగా వీరేశం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల నూతన ఎంపీడీఓగా నాగంపల్లి వీరేశం గురువారం భాద్యతలు స్వీకరించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో పనిచేస్తున్న ఆయన బదిలీపై వచ్చారు. భీమదేవరపల్లి మండలంలో ఎంపీడీవో ఎల్. భాస్కర్ భూపాలపల్లి జిల్లా ములుగు ఘనపూర్ బదిలీపై వెళ్లారు. స్థానిక జిల్లాలో పనిచేస్తున్న వారిని లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాలకు ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. కాగా మండల పరిషత్ ఆఫీసుకు వచ్చిన ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## డీలర్లంతా సరైన ఇన్పుట్‌ను అందించాలి.
### జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 నినాదం న్యూస్ :** డీలర్లంతా ట్రైనింగ్ తో సాంకేతిక విషయాలపై సరైన అవగాహన పెంచుకొని ఇన్ పుట్స్ అయినా విత్తనాలు పురుగు మందులు ఎరువులను రైతులకు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తెలిపారు. కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఇన్పుట్ డీలర్లకు ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. డీలర్లు అందరూ అర్హత పెంచుకునే అవకాశం ఈ శిక్షణతో కలుగుతుందని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. పూర్తి ఆసక్తితో ప్రతి ఒక్క డీలర్ పాల్గొని సరైన సమయంలో రైతులకు సలహాలు సూచనలు అందిస్తే వారి యొక్క పంటల దిగుబడి వృద్ధి చెందే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ నారాయణ, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీటీసీ మహేశ్వరి, మండల కో ఆప్షన్ మెంబెర్ అజీజ్, డీలర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో
# శ్రీ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** ఇంటర్ నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ లో శ్రీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ లో తమ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు షీల్డ్స్ ప్రశంసాపత్రం, సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో
# ఆర్థిక భద్రత నిధి చెక్కు అందజేత
### ఆర్గనైజర్ సెక్రెటరీ మాదరవేణి రాజేంద్ర ప్రసాద్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యం లో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు స్వర్గస్తు లైన సందర్భంగా ఆర్థిక భద్రతనిధి 60 వేలరూ పాయల చెక్కును బిరుదు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ క్లబ్సభ్యులు అకాల మరణానికి గురైతే క్లబ్ ఆనవాయితీ ప్రకారం ఆర్థిక భద్రత నిధిఅందజేయ డం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో కార్యదర్శి ఆకుల రామేశ్వర రెడ్డి, మాదరవేణి రాజేంద్ర ప్రసాద్, పెద్దన్న, బిరుదు సుశీల, సమత కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ ఎంపీడీవోగా
## శేషగిరి శర్మ బాధ్యతల స్వీకరణ.



**మిర్యాలగూడ ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 395 ఎంపీడీవోల బదిలీలలో భాగంగా మిర్యాలగూడ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి ఇటీవల సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. గురువారం మిర్యాలగూడ మండల ఎంపీడీఓగా యం. శేషగిరి శర్మ బాధ్యతలను స్వీకరించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఎంపీడీవో గా పని చేస్తూ బదిలీపై మిర్యాలగూడ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల పర్యవేక్షకులు కర్ణాకర్ రావు తోపాటు మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతాం**

**పెద్దపల్లి ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన గజ్జి కృష్ణ**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 15: (నినాదం న్యూస్):** పెద్దపల్లి డివిజన్ పరిధిలో శాంతిభద్రతలే లక్ష్యంగా పనిచేస్తామని ఏసీపి గజ్జి కృష్ణ పేర్కొన్నారు. గురువారం రోజున ఏసిపి కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏసీపి మాట్లాడుతూ అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని అసాంఘిక కార్యక్రమాలను సహించమని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు ఎటువంటి సమాచారం ఉన్న నేరుగా తనని సంప్రదించవచ్చని అన్నారు. ఇవ్ టీజింగ్లు ఎవరైనా వేధింపులకు దిగితే సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే నేరాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

## ఆచ్చేశ్వరావుగారి సేవలు అభినందనీయం ఏస్పి- సురేష్ కుమార్



**కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అతనకు ఎస్పీగా పనిచేసి బదిలీపై వెళుతున్న అచ్చేశ్వరరావు, డిసిఆర్బి డి.ఎస్.పి. రమేష్, కార్యాలయ సూపర్డెంట్లుగా పనిచేసిన శ్రీనివాస్ ,ఆలీ లను గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. అడిషనల్ ఎస్పీగా పనిచేసిన ఆచ్చేశ్వరరావ్, జిల్లాలో వివిధ పోస్టులలో మంచి సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు చాలా బాగా చేశారని అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో తాను చేసిన కృషి అమూల్యమైనదాని కొనియాడారు. ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకొని శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బందికి,అచ్చేశ్వరా రావు ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ నూతన డిఎస్పీ సదయ్య,కగజ్నాగర్ డిఎస్పీ కరుణాకర్,జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్‌లో గ్రామ పంచాయతీ సిబ్బందికు ఘన సన్మానం

### ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్ రావు





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** సుల్తాన్ పూర్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది ని ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్ రావు ఘనంగా సన్మానించారు. ఈ మేరకుపెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా చివరిరోజున గ్రామ సభలు గ్రామ ప్రత్యేక అధికారులు, సెక్రెటరీల ఆ ధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎం పీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు ముఖ్య అ తిధి గా పాల్గొని వారం రోజులుగా చేపట్టిన పారి శుధ్య కార్య క్రమాలను ఎంపీవో అనిల్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. అనంతరం పారిశుధ్య కార్య క్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయితీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. అలాగే ఉత్తమ జాతీయ అవార్డు (కాయకల్ప) ఎంపిక అయిన సుల్తాన్పూర్ పల్లె డాక్టర్స్ ని సిబ్బంది ని అభినం దించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాహసిల్దార్,ఎంపీ ఓ గ్రామాల ప్రత్యేక అధికారులు, ఎంపిటీసీ లు,సెక్రటరీలు గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సిబ్బంది ని గ్రామలలో సన్మానించారు.

# నేటి సమ్మె,గ్రామీణ బందును జయప్రదం చేయండి...



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కేంద్ర కార్మిక,రైతు సంఘాలు తలపెట్టిన కార్మిక సమ్మె,గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కుమురం భీం జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం వారు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఉద్యోగ,కార్మిక,రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు,కార్పొరేట్,మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తు కేంద్ర కార్మిక,రైతు సంఘాల వేదిక సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్తంగా దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చాయని ఈ బారి బంద్ లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని వారు కోరారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని,ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాన్ని విస్మరించి,రైతాంగం కోరుతున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలో హామిని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకే ఈ బందును విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూడిన రాజన్న,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆవరణలోనే వ్యర్థపు నీరు

**పైపులైన్ గుండా ఆవరణలోకి వస్తున్న వ్యర్థపు నీరు**

**ఆవరణం బురదమయం**



**కోదాడ, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** పట్టణ వ్యాప్తంగా పారిశుధ్యం పై పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్న కోదాడ మున్సిపాలిటీ అధికారులు... తమ కార్యాలయం ఆవరణం మాత్రం బురద మయంగా మారుతున్న పట్టించుకోవడం లేదు. అధికారులు వాడిన వ్యర్థపు నీరు బయటికి పంపించేందుకు పైపులైను ఏర్పాటు చేశారు. పైపులైన్ నుండి వచ్చిన వ్యర్థపు నీరు డ్రైనేజీ లో కలవాల్సి ఉంది. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో, వాడిన వ్యర్థపు నీరు నేరుగా కార్యాలయ ఆవరణంలోనే పడుతూ ఉండడంతో, ఆవరణం , దుర్వాసన వెదజల్లుతుందని కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పైపులైన్ గుండా వస్తున్న వ్యర్థపు డ్రైనేజీలో కలిసేలా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

### పరకాల నూతన ఎంపీడీవోగా
# పెద్ది ఆంజనేయులు



**పరకాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా పరకాల ఎంపీడీవో అనిత బదిలీపై వెళ్లగా వారి స్థానంలో పరకాల ఎంపీడీవో గా పెద్ది ఆంజనేయులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం పరకాల నూతన ఎంపీడీవోగా పెద్ది ఆంజనేయులు ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం జరిగింది. 10 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వారు అన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కు మండల ఎంపీపీ తక్కలపల్లి స్వర్ణలత జీవన్ మరియు మరియు మండల ప్రజా పరిషత్ అధికారులు ఉపాధి హామీ అధికా రులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అనం తరం ఎంపీడీవో ఆంజనేయులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# చల్లాకు జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడ సంఘం నాయకులు



**పరకాల ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్) :** నడికుడ మండలం వరికోలు గ్రామంలో గౌడ జాతికి కుల దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి శ్రీ కంఠమహేశ్వర స్వామి జాతర మహోత్సవానికి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డికి గీత కార్మికులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ వరికోల్ గ్రామంలో ఈ నెల 16వ తేదీ నుండి 21 వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి వనం ఎల్లమ్మ జమదగ్ని మహా ముని కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో అందరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు గౌడ కులానికి పెద్ద పండుగ రేణుక ఎల్లమ్మ పండుగ గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుం దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.